# క్రైమ్ మిర్రర్

THE

Voice of Anti Corruption

హైదరాబాద్

6-7-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 104

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కవితకు ఉంది ప్రత్యామ్నాయం!

సిద్ధంగా తెలంగాణ జాగృతి..


లేకుంటే ప్రజా జాగృతి

ఈసీతో యుద్ధం సమయం వృథా

తేల్చి చెబుతున్న విశ్లేషకులు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కవిత పార్టీకి టిఆర్ఎస్ దక్కదని తేలిపోయింది. సాంకేతికంగా ఆ పేరు ఇవ్వలేమని ఎలక్షన్ కమిషన్ తేల్చేసింది. ప్రస్తుతం ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు దీనిపైనే చర్చ నడుస్తోంది. పాత సెంటిమెంటును, గులాబీ పార్టీ క్యాడర్ను ఆకట్టుకోవడానికి వీలుగా టిఆర్ఎస్ అనే సంక్షిప్త నామం వచ్చేలా.. కవిత ఆ పేరును ఎంచుకున్నారు. దీనిపై దాదాపు 700 వరకు అభ్యంతరాలు వచ్చాయి. ఇందులో అత్యధిక భాగం తన తండ్రికి చెందిన భారత్ రాష్ట్ర సమితి నుంచి. అందుకే 15 రోజుల్లో గా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని..

- మిగతా 2వ పేజీలో



## బంగాళాఖాతంలో వాయుగుండం..

ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన

వాయుగుండంగా మారిన అల్పపీడనం

ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరంలో కేంద్రీకృతం

24 గంటల్లో బాలాసోర్ వద్ద తీరం దాటే అవకాశం

2లో

## ప్రకాష్ రాజ్ చుట్టూ ఉచ్చు!

ప్రశ్న రావణ్ వెనుక ఉన్నది ఆయనే

పక్కా ఆధారాలు సేకరించిన ఏపీ పోలీసులు

త్వరలో నోటీసులు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఏపీలో నటుడు ప్రకాష్ రాజ్ చుట్టూ ఉచ్చు బిగిస్తోందా? కుల చిచ్చుపెట్టే కుట్రలో ఆయన భాగమా? పవన్ కళ్యాణ్ పై కోపంతో ఆయన తెరవెనుక పావులు కదుపుతున్నారా? ప్రశ్న రావణ్ వెనుక ఉన్నది ప్రకాష్ రాజ్ అని తేలిందా? అందుకు సంబంధించిన ఆధారాలు లభించాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.





2లో




## త్వరలో స్థానిక ఎన్నికలు వస్తున్నాయి...

అన్ని చోట్లా గెలవాల్సిందే: కుప్పం నుంచి సీఎం చంద్రబాబు పిలుపు

క్షేత్రస్థాయిలో పొలిటికల్ గవర్నెన్స్ అవసరమన్న చంద్రబాబు

అధికారులు, పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని కార్యకర్తలకు సూచన

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలవాలని పిలుపు

పనితీరు ఆధారంగానే పార్టీలో పదవులు ఉంటాయని స్పష్టీకరణ

కుప్పంలో రౌడీయిజం చేస్తే సహించేది లేదని హెచ్చరిక



## ఖమేనీ అంత్యక్రియలు...

తండ్రి శవపేటిక చూసి భోరున విలపించిన కుమారులు!

ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో హతమైన ఇరాన్ అధినేత ఖమేనీ

అంత్యక్రియల కోసం టెహ్రాన్ వీధుల్లోకి లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు

అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా మిన్నంటిన నినాదాలు

కార్యక్రమాలకు దూరంగా కొత్త అధినేత మొజ్తబా ఖమేనీ

యుద్ధం కారణంగా వాయిదా పడి ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమాలు




2లో

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేసిన కేంద్రం

సహజవాయువు సరఫరాపై అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేత

హర్మ్మూజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్జీ నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి 9న ఈ ఆంక్షలు విధింపు

తాజా నిర్ణయంతో పరిశ్రమలు, గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మ్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్జీ) రవాణా తిరిగి

## కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు

కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటనకు బయలుదేరిన కేటీఆర్

- జనగామ జిల్లా పెంబర్తి వద్ద కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు
- భారీ కాన్వాయ్‌కు అనుమతి లేదంటూ పోలీసుల అభ్యంతరం
- కేటీఆర్, బీఆర్ఎస్ నేతలతో పోలీసుల స్వల్ప వాగ్వాదం
- చర్చల తర్వాత కేటీఆర్ పర్యటనకు అనుమతి



2లో

## అవి దొంగ ఏడుపులేమో అన్న ట్రంప్...

ఘాటుగా స్పందించిన ఇరాన్

ఖమేనీ అంత్యక్రియలపై ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

ప్రజలది నకిలీ ఏడుపు కావచ్చని అనుమానం వ్యక్తం చేసిన ట్రంప్

ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇరాన్

సువాసనను చంపలేరంటూ ఇరాన్ ఘాటు కౌంటర్

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఖమేనీ కోసం



## భారత శాస్త్రవేత్తల ఘనత..

### ప్రయోగశాలలో కృత్రిమ 'మాయ' సృష్టి

ఐఐటీ బాంబే, ఐసీఎంఆర్ పరిశోధకుల కీలక ఆవిష్కరణ

ప్రయోగశాలలో 'ప్లాసెంటా ఆన్ చిప్' రూపకల్పన

గర్భిణులకు ఇచ్చే మందుల భద్రతపై అధ్యయనానికి మార్గం సుగమం

జంతు ప్రయోగాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడనున్న నమూనా

గర్భధారణ సమస్యలపై పరిశోధనలకు ఎంతో ప్రయోజనకరం




# ప్రకాష్ రాజ్ చుట్టూ ఉచ్చు!

(మొదటి పేజీ తరువాయి)

**పక్కా వ్యూహంతోనే..:** ఏపీలో జోసెఫ్ రావణ్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పటివరకు ఆయన అరెస్టు జరిగిన తర్వాత ఐదు సార్లు బెయిల్ లభించింది. ఇలా బెయిల్ పై బయటకు వస్తున్న తరుణంలో మరో కేసు నమోదవుతోంది. మళ్లీ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. అయితే రావణ్ వెనుక ప్రకాష్ రాజ్ హస్తం ఉన్నట్లు వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని, ముఖ్యంగా ఆయన సతీమణి టార్గెట్ చేస్తూ అసభ్యకర వ్యాఖ్యలతో లైవ్ పెడతానని జోసెఫ్ రావణ్ రంకెలు వేశారు. ఈ వ్యవహారం వెనుక ప్రకాష్ రాజ్ ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. హిందుత్వాన్ని, హిందూ దేవాలయాలను టార్గెట్ చేయడం దగ్గర్నుంచి పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం పై బురద జల్లడం వరకు అంతా ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్న కుట్రగా పోలీసులు అనుమానిస్తున్నారు. దమ్ముంటే తనను అరెస్టు చేయాలంటూ జోసెఫ్ సవాల్ విసిరిన వీడియోలు వెనుక అసలు మాస్టర్ మైండ్ ప్రకాష్ రాజ్ అని పోలీసుల దర్యాప్తులో తేలినట్లు ప్రచారం నడుస్తోంది.



**చిక్కిన ఆడియో కాల్ సంభాషణ..**

జోసెఫ్ రావణ్ అరెస్టులు వరుసగా జరుగుతున్నాయి. పోలీసులు ఆయనను వేరువేరు ప్రాంతాలకు తిప్పుతూ విచారిస్తున్నారు. దీని వెనుక పెద్ద వ్యూహమే ఉన్నట్లు కనిపిస్తోంది. అసలైన కుట్ర దారులను బయటకు లాగేందుకు ఉద్దేశపూర్వకంగానే ఈ అరెస్టుల పర్వం కొనసాగుతోందని అనుమానాలు ఉన్నాయి. ఈ విషయంలో పోలీసుల అంచనాలు ఫలించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జోసెఫ్ రావణ్, ప్రకాష్ రాజ్ మధ్య జరిగినట్లు చెబుతున్న ఒక రహస్య ఫోన్ కాల్ ఆడియో రికార్డింగ్ పోలీసుల చేతికి చిక్కినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కుల చిచ్చు పెట్టి, ఓటమి ప్రభుత్వాన్ని డిఫెన్స్ లో పడేసేందుకు ప్రకాష్ రాజ్ కేంద్రంగా సోషల్ మీడియా వ్యూహాలు సిద్ధం చేశారు అనడానికి కొన్ని ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ తోపాటు కూటమి ప్రభుత్వాన్ని ఏ విధంగా టార్గెట్ చేయాలి? అరెస్టు జరిగితే ఎలా స్పందించాలి? అనే విషయాలపై ప్రకాష్ రాజ్ టీం జోసెఫ్ రావణ్ కు స్క్రిప్ట్ అందించినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ నినాదాలు తోనే ఆయనను తాజాగా టార్గెట్ చేసినట్లు అర్థం అవుతోంది. పరిస్థితులు చూస్తుంటే త్వరలోనే ఏపీ పోలీసులు ప్రకాష్ రాజుకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. మరి కొన్ని సాంకేతిక ఆధారాలు సేకరించి ప్రకాష్ రాజ్ చుట్టూ ఉచ్చు బిగించాలన్నది ఆలోచనగా సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## బంగాళాఖాతంలో వాయుగుండం..

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఈ వాయుగుండం ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఒడిశాలోని బాలాసోర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో, చాంద్‌బలి, దిఘాలకు చెరో 60 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ రానున్న 24 గంటల్లో చాంద్‌బలి-దిఘా మధ్య బాలాసోర్ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలోని ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ పేర్కొంది. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాయుగుండం కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## ఖమేనీ అంత్యక్రియలు...

అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హతమైన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు టెహ్రాన్‌లో కొనసాగుతున్నాయి. ఆదివారం లక్షలాది మంది ప్రజలు టెహ్రాన్ వీధుల్లోకి, గ్రాండ్ మొసల్లా కాంప్లెక్స్‌లోకి తరలివచ్చి తమ ప్రియతమ నేతకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా "డెత్ టు అమెరికా", "డెత్ టు ఇజ్రాయెల్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. జులై 4న ప్రారంభమైన ఈ అంత్యక్రియల కార్యక్రమాలు ఆరు రోజుల పాటు కొనసాగి, జులై 9న మషద్‌లో ఖననంతో ముగుస్తాయి. టెహ్రాన్‌లో జరిగిన ప్రార్థనల్లో ఖమేనీ ముగ్గురు కుమారులు మోస్తఫా, మీసమ్, మసౌద్‌తో పాటు ఉన్నతాధికారులు, సైనిక ప్రముఖులు పాల్గొన్నారు. తండ్రి శవపేటికను చూసి కుమారులు కన్నీటిపర్యంతమయ్యారు. 36 ఏళ్లు ఇరాన్‌ను పాలించిన ఖమేనీ, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఇరాన్ యుద్ధంలో జరిగిన తొలి దాడుల్లో తన కుటుంబ సభ్యులతో సహా హతమయ్యారు. యుద్ధం కారణంగా మార్చిలో జరగాల్సిన ఈ కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. ప్రస్తుతం అమలవుతున్న కాల్పుల విరమణ నేపథ్యంలో వీటిని తిరిగి ప్రారంభించారు. అయితే, ఖమేనీ రెండో కుమారుడు, ఆయన తర్వాత ఇరాన్ మూడో సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ ఈ కార్యక్రమాలకు హాజరుకాలేదు. ఫిబ్రవరిలో జరిగిన దాడుల్లో ఆయన గాయపడినట్లు, భద్రతా కారణాల దృష్ట్యా ఆయన బయటకు రావడం లేదని తెలుస్తోంది. ఇజ్రాయెల్ మళ్లీ దాడి చేయవచ్చనే ఆందోళనల నడుమ ఆయన కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారు. ఈ అంత్యక్రియలు ఇస్లామిక్ రిపబ్లిక్ పాలన కొనసాగింపును, ఐక్యతను చాటే రాజకీయ ప్రదర్శన అని విశ్లేషకులు భావిస్తున్నారు. పటిష్ఠ భద్రత నడుమ జరుగుతున్న ఈ కార్యక్రమాలకు పలు దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. రానున్న రోజుల్లో మరిన్ని ఊరేగింపుల తర్వాత మషద్‌లోని ఇమామ్ రెజా పుణ్యక్షేత్రంలో ఖమేనీ భౌతిక కాయాన్ని ఖననం చేయనున్నారు.

## భారత శాస్త్రవేత్తల ఘనత..

### ప్రయోగశాలలో కృత్రిమ 'మాయ' సృష్టి

భారత వైద్య పరిశోధన రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఐఐటీ బాంబే పరిశోధకులు, ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్స్ హెల్త్ (చీ×=ఔశీ్ఠ) సహకారంతో దేశీయంగా "ప్లాసెంటా ఆన్ చిప్" అనే పరికరాన్ని విజయవంతంగా అభివృద్ధి చేశారు. గర్భధారణ సమయంలో తల్లికి, గర్భస్థ శిశువుకు మధ్య వారధిగా పనిచేసే మానవ మాయ (ప్లాసెంటా) పనితీరును ఇది ప్రయోగశాలలో అనుకరిస్తుంది. ఈ సూక్ష్మ పరికరం నిర్మాణం చాలా సరళంగా ఉంటుంది. ఇందులో రెండు గదుల వంటి నిర్మాణం ఉండి, మధ్యలో ఒక పొర ఉంటుంది. ఒకవైపు మానవ మాయ కణాలను, మరోవైపు రక్తనాళాల కణాలను పెంచుతారు. దీని ద్వారా తల్లి నుంచి బిడ్డకు పోషకాలు, ఆక్సిజన్ ఎలా వెళ్తాయో, వ్యర్థాలు ఎలా బయటకు వస్తాయో అధ్యయనం చేయవచ్చు. హార్మోన్ల ఉత్పత్తి, ఔషధాల రవాణా వంటి కీలక ప్రక్రియలను ఈ పరికరం విజయవంతంగా నమూనా చేయగలిగింది. గర్భధారణ సమయంలో మాయపై నేరుగా పరిశోధనలు చేయడం నైతికంగా, భౌతికంగా చాలా కష్టం. ఈ నేపథ్యంలో, జంతువులపై ప్రయోగాలకు బదులుగా మానవ సంబంధిత నమూనాతో అధ్యయనం చేసేందుకు ఈ ఆవిష్కరణ ఎంతగానో ఉపయోగపడుతుంది. గర్భిణులకు ఇచ్చే మందులు గర్భస్థ శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ముందుగానే అంచనా వేయడానికి, తద్వారా సురక్షితమైన చికిత్సలు అందించడానికి ఇది దోహదపడుతుంది. గర్భధారణలో ఎదురయ్యే సమస్యలపై లోతైన పరిశోధనలకు కూడా మార్గం సుగమం చేస్తుంది. ఐఐటీ బాంబేకి చెందిన ప్రొఫెసర్ అభిజిత్ మజుందార్, ఐసీఎంఆర్-ఎన్ఐఆర్‌డబ్ల్యూహెచ్‌కు చెందిన ప్రొఫెసర్ దీపక్ మోదీ ఈ పరిశోధనకు నేతృత్వం వహించారు. ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'బయోఫ్యాబ్రికేషన్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌కు జనగామ జిల్లాలో పోలీసుల నుంచి అడ్డంకి ఎదురైంది. కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటనకు భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ఆయనను పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం కేటీఆర్ తన పర్యటనలో భాగంగా భారీ సంఖ్యలో వాహనాలతో కూడిన కాన్వాయ్‌తో కన్నెపల్లికి బయలుదేరారు. అయితే, ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని పోలీసులు పెంబర్తి వద్ద వాహనాలను నిలిపివేశారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కేటీఆర్ జోక్యం చేసుకుని, తన కాన్వాయ్‌లోని అన్ని వాహనాలను అనుమతించాల్సిందేనని పట్టుబట్టారు. కాన్వాయ్‌ను నిలిపివేయడంపై ఆయన పోలీసు అధికారులతో మాట్లాడారు. కొద్దిసేపటి చర్చల తర్వాత పోలీసులు వెనక్కి తగ్గడంతో, కేటీఆర్ కాన్వాయ్ యథావిధిగా కన్నెపల్లి పంప్‌హౌస్ వైపు తన పర్యటనను కొనసాగించింది.

## కవితకు ఉంది ప్రత్యామ్నాయం!

లేకుంటే దరఖాస్తుల క్లోజ్ చేస్తామని ఎలక్షన్ కమిషన్ కవితకు అల్టిమేట్ జారీ చేసింది. అయితే తాను న్యాయపోరాటం చేస్తానని.. ఎట్టి పరిస్థితుల్లో పేరు మార్చుకోబోనని కవిత చెబుతున్నారు.

**కోర్టుల జోక్యం ఉండదు..**

ఎన్నికల సంఘం లాంటి రాజ్యాంగ వ్యవస్థ జోలికి న్యాయస్థానం పోదు. ఒకసారి కేంద్ర ఎన్నికల సంఘం ఏదైనా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని తిరస్కరిస్తే.. అటు తరువాత కోర్టు జోక్యం చేసుకున్న దాఖలాలు లేవు. ఫలానా పేరును సదర వ్యక్తికే కేటాయించాలి అని అత్యున్నత న్యాయస్థానం ఈసికి ఆదేశించిన దాఖలాలు కూడా కనిపించడం లేదు. ఒకవేళ కవిత పంతానికి పోయి కోర్టు మెట్లు ఎక్కితే అది కేవలం కాలయాపనకు మాత్రమే దారితీస్తుంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు దాటుతోంది. ఉన్నది తక్కువ సమయమే. ఇలాంటి కీలక తరుణంలో కేవలం పేరు వివాదాల చుట్టూ కోర్టుల చుట్టూ తిరిగితే కాలం కరిగిపోతుంది. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం మాత్రం సాధ్యం కాదు.

**ప్రత్యేక వేదిక..**

కవితకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ జాగృతి పేరు ఉంది. ఆ పేరుతోనే ఆమె సుపరిచితురాలు అయ్యారు తెలంగాణ సమాజంలో. కెసిఆర్ కుమార్తెగా తెరపైకి రావచ్చు కానీ.. ఆమెకు ఇంతటి గుర్తింపు మాత్రం తెలంగాణ జాగృతి మూలంగానే. వాస్తవానికి బంజారాహిల్స్ లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించినప్పుడే.. చాలామంది అదే పేరుతో పొలిటికల్ ఎంట్రీ ఇస్తారని భావించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో సాంస్కృతిక పునరుజ్జీవనం ద్వారా, బతుకమ్మ పండుగ ద్వారా కవిత మహిళల్లో, గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ జాగృతి బ్రాండ్ ను విపరీతంగా ప్రమోట్ చేసారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సమస్త కు ప్రతి గ్రామంలోనూ బలమైన నెట్వర్క్ కమిటీలు ఉన్నాయి. ఒక కొత్త పేరును ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పడే శ్రమ కంటే.. ఇప్పటికే బ్రాండ్ ఇమేజ్ ఉన్న తెలంగాణ జాగృతి, తెలంగాణ ప్రజా జాగృతి అనే పేర్లతో పార్టీగా మారిస్తే క్యాడర్ అనుసంధానం అవుతుందని విశ్లేషకులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రజానీకం పై విపరీతమైన ప్రభావం చూపింది. ఆ విషయం కవితకు సైతం తెలుసు. అందుకే ఆమె టిఆర్ఎస్ అనే మూడు అక్షరాల కోసం ఈసీతో యుద్ధం చేయాలనుకుంటున్నారు. కానీ అది వృధా ప్రయాస. వాస్తవానికి ప్రజా సమస్యలతో మమేకమై పనిచేస్తున్నారు కవిత. స్వల్ప కాలంలోనే ఆమె గుర్తింపు సాధించారు. పైగా కెసిఆర్ కుమార్తె అనే బ్రాండ్ ఇమేజ్ ఆమె సొంతం. ఇటువంటి తరుణంలో సమయాన్ని వృధా చేయకుండా.. తెలంగాణ రాజకీయాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోరాటం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. మరి కవిత ఆలోచన ఎలా ఉందో చూడాలి.

## అవి దొంగ ఏడుపులేమో అన్న ట్రంప్...



ప్రజలు కన్నీరుపెడుతుండడంపై స్పందిస్తూ.. అవి 'దొంగ ఏడుపులు' కావచ్చని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికాకు నాగరికత, చరిత్ర లేవంటూ ఘాటుగా బదులిచ్చింది. యాక్సియోస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఖమేనీ అంత్యక్రియలకు భారీగా జనం తరలిరావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రజలు ఖమేనీని ద్వేషిస్తారని తాను భావించానని, ఇప్పుడు కనిపిస్తున్నది నకిలీ శోకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇరాన్ ఉన్నత నాయకత్వం మొత్తం ఒకేచోట ఉందని, వారిని ఒక్క దెబ్బతో లేపేయగలమని, కానీ తర్వాత చర్చలు జరపడానికి ఎవరూ మిగలరనే ఉద్దేశంతోనే అలా చేయడం లేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై అర్మేనియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా స్పందించింది. "వ్యక్తులను చంపగలరు, కానీ వారి ఆశయాలను చంపలేరు. మీరు అయతొల్లా ఖమేనీని చంపారు. కానీ నిజానికి మీరు ఒక సుగంధ ద్రవ్యాల సీసాని పగలగొట్టారు, దాని సువాసన ఇప్పుడు ప్రతిచోటా వ్యాపించింది" అని పేర్కొంది. అమెరికాకు నాగరికత, చరిత్ర, గౌరవం లేవని విమర్శించింది. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. టెహ్రాన్‌లో ఆయన అంత్యక్రియలకు లక్షలాది మంది హాజరవుతూ "అమెరికాకు మరణం" అంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపు, ఇరాన్ సంతాప దినాలు ముగిశాక ఇరు దేశాల మధ్య చర్చలు పునఃప్రారంభం అవుతాయని ట్రంప్ సూచనప్రాయంగా తెలిపారు.

## త్వరలో స్థానిక ఎన్నికలు వస్తున్నాయి...

తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, మూడో రోజు పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా కార్యకర్తలు వ్యవహరించాల్సిన తీరుపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. పై స్థాయిలోనే కాకుండా క్షేత్ర స్థాయిలో కూడా పొలిటికల్ గవర్నెన్స్ ఉండాలని, అప్పుడే నిజమైన సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం కుప్పంలో పర్యటనలో భాగంగా రైతులు, పీ4 లబ్దిదారులు, అధికారులతో వరుస భేటీలు నిర్వహించిన అనంతరం, ఆయన నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డితో పాటు ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ యంత్రాంగం, ప్రభుత్వ అధికారులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను అధికారులకు వివరించి, ప్రజా సమస్యలను పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పేదల పక్షాన నిలిచే టీడీపీ నేతలు, కార్యకర్తలకు ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలవాలని, వారిని గౌరవించాలని అన్నారు. గత ఐదేళ్ల పాలన (2019-24) రాష్ట్రానికి ఒక పీడకల వంటిదని, ఆ సమయంలో కుప్పం నియోజకవర్గంలో కూడా ప్రశాంతతను దెబ్బతీయాలని నాటి పాలకులు విఫలయత్నం చేశారని చంద్రబాబు విమర్శించారు. గొడ్డలి పార్టీ కుట్రల పట్ల కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, కుప్పంలో ఎవరైనా రౌడీయిజం చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, వాటన్నింటిలోనూ టీడీపీ నేతృత్వంలోని కూటమి అభ్యర్థులే గెలవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు సహా స్థానిక సంస్థలన్నింటినీ కూటమే కైవసం చేసుకోబోతోందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం కార్యకర్తలకు సమాజంలో మంచి పేరు, గుర్తింపు ఉందని, దానికి భంగం కలిగేలా ఎవరూ ప్రవర్తించకూడదని హితవు పలికారు. పార్టీలో పదవుల కేటాయింపుపై కూడా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై పనితీరు ఆధారంగానే పదవులు ఉంటాయని, నియామకాల్లో ఎలాంటి మొహమాటాలకు, సిఫారసులకు తావుండదని తేల్చిచెప్పారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించబోమని భరోసా ఇచ్చారు. బూత్ స్థాయి నుంచి ఏ పదవికైనా కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేసిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. తాజా నిర్ణయంతో పరిశ్రమలు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, ఇతర వినియోగదారులపై ఒత్తిడి తగ్గనుంది. ఇకపై గ్యాస్ కేటాయింపులు సాధారణ వాణిజ్య ఒప్పందాల ప్రకారం కొనసాగుతాయి.




# ఉన్నది ఉన్నట్టు రాస్తే ఉలికిపాటు ఎందుకు?!



## హవ్వ... వార్తలు రాసిన రిపోర్టర్ల అంతు చూస్తామని బెదిరింపులా??

## అయినా ఈ ఉడుత ఊపులకు...తాటాకు చప్పులకు అదిరేది... బెదిరేది లేదు

నిజాలను నిగ్గు తేల్చే క్రమంలో వెరిసేది లేదు... వెన్ను చూపేది లేదు

ఓ సబ్ రిజిస్ట్రార్ అండదండలతో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్లాట్ ల రిజిస్ట్రేషన్ జరిగిందన్నది ముమ్మాటికి అక్షర సత్యం

ఫోర్జరీ డ్యాక్ మెంట్ల పై జి పి ఏ హోల్డర్ గా సంతకాలు చేసింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని మంత్రిగా పని చేసిన వ్యక్తి సోదరుడు

1992లోనే ప్లాట్ల కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్లు చేసిన యజమానులు

అయినా సాంకేతిక లోపాన్ని ఆసరాగా చేసుకుని ఖాళీగా ఉన్న ప్లాట్లను కబ్జా చేసి, ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్

ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెనుక చక్రం తిప్పింది ఒక డాక్యుమెంటు రైటర్




> ఓ సబ్ రిజిస్ట్రార్ తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ఏకంగా నెల రోజుల వ్యవధిలో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఆరు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన వైనాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన రిపోర్టర్ల ను కొంతమంది వ్యక్తులు అంతు చూస్తామని బెదిరించడం హాస్యాస్పదంగా ఉంది. ఉన్నది ఉన్నట్లుగా, జరిగింది జరిగినట్లుగా అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టు ను చంపేస్తామంటూ కొంతమంది వ్యక్తులు బెదిరింపులకు దిగడం సిగ్గు చేటు. అయినా ఈ ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్ళకు బెదిరే వారెవరు ఇక్కడ లేరని సదరు వ్యక్తులు తెలుసుకుంటే మంచిది. నిజాలను నిగ్గు క్రమంలో, ప్రభుత్వ కార్యాల యాల వేదికగా జరుగుతున్న అవినీతి, అక్రమాలను ఎండగట్టడంలో ఎవరికీ వెరిసేది లేదు. వెన్ను చూపేది.

**(క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి):** అవినీతి అక్రమాలను తీసుకువచ్చే క్రమంలో ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొంటాం. తుర్కయంజాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో 1992 లోనే 16 మంది యజమానులు కలిసి 17 ఎకరాలలో ఆనాటి గ్రామపంచాయతీ పాలకవర్గం అనుమతితో లే అవుట్ అభివృద్ధి చేసి 225 ప్లాట్లను సాధారణ, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు విక్రయించారు. ఇప్పటికే ఈ లేఔట్ లో దాదాపుగా అన్ని ప్లాట్ లలో ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. అయితే ఇంకా కొన్ని ప్లాట్లు ఖాళీగా ఉండడడం, యజమానులు దూర ప్రాంతంలో ఉండడం భూమాఫియా రాయళ్ల కు కలిసి వచ్చింది. ఇదే అదునుగా ఖాళీగా ఉన్న ప్లాట్ లకు గతంలో లే ఔట్ అభివృద్ధి చేసిన తొమ్మిది మంది యజమానులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా పనిచేసిన ఓ వ్యక్తి సోదరుడు వద్ద డబ్బులు తీస్కొని, లే ఔట్ ను జిపిఏ చేశారు. అయితే ఆ తరువాత యజమానులు ఈ విషయాన్ని మర్చిపోవడం తో ఇప్పటికీ సదరు వ్యక్తి పేరిట జిపిఏ కొనసాగుతుండడం తో భూమాఫియా కు అమాయక ప్లాట్ల యజమానుల నోళ్ళల్లో మట్టి కొట్టడానికి ఓ పథకాన్ని రచించారు. జిపిఏ హక్కులు కలిగిన వ్యక్తి ద్వారా ఇతరులకు ఫోర్జరీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించే కార్యక్రమానికి తెర లేపారు. ఏప్రిల్ లో ఒక ప్లాట్ ముందుగా ఇదేవిధంగా రిజిస్ట్రేషన్ చేయించిన భూమాఫియా, గత నెలలో ఏకంగా ఐదు ప్లాట్లను ఫోర్జరీ పత్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ వ్యవహారమంతా సబ్ రిజిస్ట్రా ర్ కు తెలిసే జరిగినట్లుగా తమ వద్ద స్పష్టమైన ఆధారాలున్నట్లుగా బాధితులు తెలియజేశారు. ఒక్కొక్క ప్లాట్ ను ఫోర్జరీ పత్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయడానికి ఓ డాక్యుమెంట్ రైటర్ ద్వారా భూమాఫియా సబ్ రిజిస్ట్రార్ కు 5 లక్షల రూపాయల చొప్పున చెల్లించినట్లు తెలుస్తోందని బాధితులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చినందుకు, విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ ) అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చెప్పిన జర్నలిస్టులను తన అనుచర గుణంతో కలిసి సబ్ రిజిస్ట్రార్ బెదిరింపులకు దిగడం విడ్డూరంగా ఉంది. అవినీతి అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్ పై శాఖపరమైన విచారణకు ఆదేశించి అతని తక్షణమే విధులనుంచి సస్పెండ్ చేయాలనీ బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఫోర్జరీ పత్రాల ద్వారా సాంకేతిక లోపాన్ని ఆసరాగా చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలో గతంలో అభివృద్ధి చేసిన లేఅవుట్ సర్వే నెంబర్లతో పాటు, రిజిస్ట్రార్ ను మేనేజ్ చేసిన డాక్యుమెంట్ రైటర్ వివరాలతో పాటు, మాజీ మంత్రి సోదరుడు సృష్టించిన ఫోర్జరీ పత్రాలకు సంబంధించిన సమగ్ర ఆధారాలతో వార్త కథనాన్ని తదుపరి ' క్రైమ్ మిర్రర్ దినపత్రిక ' సంచికలో ప్రచురించనున్నాము

## ఢిల్లీలో రూ.105 కోట్లతో సరికొత్త ఏపీ భవన్..!

విజయవాడ, జూలై : దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను చాటేలా సరికొత్త ఏపీ భవన్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. విభజన అనంతరం సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ భవన నిర్మాణ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. అక్షరాలా రూ.105 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఢిల్లీకి వచ్చే రాష్ట్ర పౌరులకు, ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు అత్యుత్తమ సేవలు అందించేలా, అన్ని రకాల అత్యాధునిక వసతులతో ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఈ నూతన ఏపీ భవనాన్ని సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఇది కేవలం ఒక అతిథి గృహంగానే కాకుండా, ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన పూర్తి స్థాయి పరిపాలన మరియు ఆతిథ్య కేంద్రంగా సేవలందించనుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన దౌత్యపరమైన సమావేశాలు, పారిశ్రామికవేత్తలతో చర్చలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకునేలా ఇందులో కాన్ఫరెన్స్ హాళ్లు, వీఐపీ లాంజ్‌లు మరియు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక భవన నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్' కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పగించింది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్

4

సోమవారం

6-7-2026

# మారుతోన్న రాయలసీమ

రాయలసీమ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చారు. రాయలసీమ కేంద్రంగా ఎందరో రాజకీయాలు చేశారు. కానీ ఆ స్థాయిలో రాయలసీమ మాత్రం అభివృద్ధి చెందలేదు. కానీ కూటమి వచ్చిన తరువాత రాయలసీమ రూపురేఖలు మారుతున్నాయి. దశాబ్దాలుగా కేవలం కాగితాలకే పరిమితమై, రాజకీయ శంకుస్థాపనల డ్రామాతో విసిగిపోయిన కడప స్టీల్ ప్లాంట్ వ్యవహారంలో ఎట్టకేలకు ఒక బలమైన ముందడుగు పడింది. కడప స్టీల్ ప్లాంట్ కు శ్రీకారం చుట్టనున్నారు. ఇది కేవలం కొబ్బరికాయలు కొట్టే మరో సాంప్రదాయక భూమి పూజ కాదు. పక్కాగా నిర్మాణ పనుల ప్రారంభోత్సవం. జిందాల్ ఆధ్వర్యంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ తొలి దశ ఉత్పత్తిని అత్యంత వేగంగా అందుబాటులోకి తెచ్చేలా ఒక లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఇది నిజంగా రాయలసీమ చరిత్రలో సువర్ణ అధ్యాయం. ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలతో వివాదాల మయంగా మారిన రాయలసీమ.. ఇప్పుడు పారిశ్రామికంగా.. రాయల పరిశ్రమల సీమగా రూపాంతరం చెందుతూ ఉండడం శుభపరిణామం. ఉత్పత్తి రంగానికి సంబంధించిన పరిశ్రమలు రాయలసీమలో ఏర్పాటు అవుతున్నాయి. అయితే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా నిలబెట్టడంలో శ్రీ సిటీ కీలక పాత్ర పోషించింది. గ్లోబల్ కంపెనీలకు క్యారాఫ్ అడ్రస్ గా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ జరుగుతున్న పరిశ్రమల జాతర ఒక ఎత్తు అయితే.. ఇటీవల ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ రంగాల్లో వచ్చిన పెట్టుబడులు మరో ఎత్తు. రాయల్ ఎన్ఫీల్డ్, హీరో మోటో కార్ప్ వంటి దిగ్గజ సంస్థలు రాయలసీమలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో తమ ప్లాంట్లను నిర్మించాయి. వేలాదిమంది స్థానిక యువతకు, గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించాయి. గతంలో వచ్చిన కియా మోటార్స్ అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించింది. అయితే ప్రస్తుతం శ్రీ సిటీ ఉమ్మడి చిత్తూరు జిల్లా పారిశ్రామిక వైభవానికి సరికొత్త కేంద్రంగా మారింది. అన్నింటికీ మించి రాయలసీమ గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశంలోనే టాప్ హబ్ గా మారింది. కర్నూలు, నంద్యాల జిల్లాలో గ్రీన్ కో, ఆర్సలర్ మిట్టల్, ఐర్ఈడిఏ భాగస్వామ్యంతో ప్రపంచంలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టులు వేగం గా రూపుదిద్దుకుంటున్నాయి. గతంలో వెనుకబడిన ప్రాంతంగా.. కరువు సీమగా ముద్రపడిన రాయలసీమ.. ఇప్పుడు పరిశ్రమలకు స్వర్గధామంగా మారింది. అటు బెంగళూరు ఐటి, ఆటోమొబైల్ క్యారిడర్.. ఇటు చెన్నై పోర్టులకు కనెక్టివిటీ ఉండడంతో రాయలసీమ కు ప్లస్ పాయింట్ గా నిలుస్తోంది. ప్రధానంగా ఖనిజ సంపద, ఇనుప ఖనిజం, సున్నపురాయి నిల్వలు భారీ సిమెంట్, స్టీల్ పరిశ్రమలకు బలమైన పునాదులుగా మారాయి. బలమైన రాజకీయ సంకల్పం, స్థిరమైన పారిశ్రామిక విధానాలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుండడంతో రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడు ఏ టర్న్ తీసుకుంటాయో ఊహించడం చాలా కష్టం. నిన్నటి వరకూ ఓ లెక్కన సాగిన రాజకీయం.. నేటి ఉదయానికి మరోలా మారిపోతుంది. అధికార టీడీపీ కూటమి, విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య సాగుతున్న పొలిటికల్ వార్లో.. "క్రెడిట్" అనే అంశం చాలా కీలకంగా మారుతోంది. ఏ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించి అయినా మేమంటే మేమే కారణమనే వైఖరి పార్టీలలో కనిపిస్తోంది. మొన్నటి గూగుల్ డేటా సెంటర్ మొదలుకుని.. నేటి కడప స్టీల్ ప్లాంట్ వరకూ పొలిటికల్ పార్టీలు ఈ" క్రెడిట్"ను తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో ఉండగా.. ఆయా పార్టీల మద్దతుదారులు సోషల్ మీడియాలో వీటిని హోరెత్తిస్తున్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సీఎం చంద్రబాబు ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రెండు దశాబ్దాల రాయలసీమ ప్రజల కల ఈరోజు నెరవేరిందన్నారు. సున్నపురాళ్లపల్లిలో జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించి ఈ కలను నిజం చేశామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం శంకుస్థాపనలతో సరిపెట్టి ప్రజలను మభ్యపెడితే... మేం పనులు మొదలుపెట్టి రాయలసీమ స్టీల్ ప్లాంటుకు వాస్తవరూపం ఇస్తున్నామని పనిలోపనిగా వైసీపీపైనా విమర్శలు చేశారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామన్నారు చంద్రబాబు. కడపలో స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. సజ్జన్ జిందాల్, జేఎస్ డబ్ల్యూ స్టీల్ బృందానికి అభినందనలు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకమైన మైలురాయిగా జగన్ అభివర్ణించారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంటూ ట్వీట్ చేశారు. ఎన్నో ఏళ్ల కృషి, ప్రణాళిక అనే పునాదులపై ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు నిర్మితమవుతాయన్న వైఎస్ జగన్.. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కడప స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టుకు కీలకమైన పునాదులు వేశామన్నారు. పర్యావరణ అనుమతులు, నీటి కేటాయింపు, భూముల కేటాయింపు, రహదారుల అనుసంధానం వంటి మౌలిక సదుపాయాల కోసం భూమిని అందించామన్నారు. ఈ కారణాలతోనే ప్రాజెక్టు వేగంగా కదిలిందన్న జగన్.. కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా ఈ ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా పనులు ప్రారంభం కావటం సంతోషకరమంటూ జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. మరోవైపు జగన్ చేసిన ట్వీట్‌కు సజ్జన్ జిందాల్ రిప్లై ఇచ్చారు." మీ శుభాకాంక్షలకు ధన్యవాదాలు, జగన్ గారు..మీ ప్రభుత్వ హయాంలో లభించిన ప్రారంభ అనుమతుల నుంచి నేటి ఈ ప్రారంభోత్సవం వరకు సాగిన ఈ ప్రయాణం నిరంతర కృషికి నిదర్శనం. ఈ ప్రాంత యువత, కుటుంబాల కోసం ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము." అంటూ జిందాల్ ట్వీట్ చేశారు. సజ్జన్ జిందాల్ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో టీడీపీ వర్సెస్ వైసీపీగా మారుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతుల ద్వారానే కడప స్టీల్ ప్లాంట్ సాధ్యమైందని స్వయంగా జిందాల్ చెప్పారని వైసీపీ మద్దతుదారులు ట్వీట్లు చేస్తున్నారు. జగన్ హయాంలో వేగంగా ఇచ్చిన అనుమతులతోనే ఈ ప్రాజెక్టు కల సాకారమవుతోందని.. టీడీపీ ప్రభుత్వం క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని విమర్శిస్తున్నారు.

అందం అంటే ఏమిటి? ఈ నైరూప్య ప్రశ్నకు మానవ నాగరికత ప్రారంభం నుండి నేటి వరకు యుగయుగాలుగా కవులు, తత్వవేత్తలు, కళాకారులు మరియు సామాన్యులు వేర్వేరు కోణాల్లో విభిన్నమైన సమాధానాలు ఇస్తూనే ఉన్నారు. కొందరు అందాన్ని బాహ్య శారీరక రూపంలో వెతుకుతారు, కొందరు వస్త్రాలంకరణలో చూస్తారు, మరికొందరు తాము అనుభవించే వైభవంలో, సంపదలో లెక్కిస్తారు . కానీ జీవితాన్ని లోతుగా పరిశీలించి ఆలోచిస్తే, నిజమైన అందం అనేది బాహ్య ఆడంబరంలో లేదా ప్రదర్శనలో లేదు అని, అది కేవలం సరళతలోనే దాగి ఉందని మనకు స్పష్టంగా అర్థమవుతుంది. ఉదాహరణకు ఒక అడవి పువ్వు తనలో ఎన్నో రంగుల హంగులు, అదనపు నగలు లేకుండానే చూసేవారి మనసును ఎంతగానో ఆకట్టుకుంటుంది.

# నిజమైన అందం ఎక్కడుంది?



ఒక అమాయకపు చిన్నారి లేదా కన్నతల్లి చిరునవ్వు ఎలాంటి ఆధునిక సౌందర్య అలంకరణలు లేకుండానే నేరుగా హృదయాన్ని తాకుతుంది. ఇదే సరళత యొక్క అసలైన గొప్పతనం. దీనినే మహనీయులు అంతర్గత సౌందర్యం అని పిలిచారు. ప్రకృతి ఒడిలో సహజమైన నిరాడంబర అందాలు మన చుట్టూ విస్తరించి ఉన్న ఈ అనంతమైన ప్రకృతి కంటే గొప్ప సౌందర్య పాఠాలు నేర్పే గురువు మరొకటి లేదు. ఆకాశాన్ని తాకే ఎత్తైన కొండలు, నిరంతరం పరవళ్ళు తొక్కే నదులు, అంచుల్లేని విశాల ఆకాశం, పచ్చని చెట్లు వీటిలో ఏదీ కూడా కృత్రిమంగా అలంకరించుకోవడానికి తాపత్రయపడదు. అయినా సరే అవి ప్రపంచంలోని అన్నింటికంటే ఎక్కువగా చూసేవారి కళ్ళను, అలసిన మానవ మనసును అమితంగా ఆకర్షిస్తాయి. సూర్యోదయం మరియు సూర్యాస్తమయం సమయాల్లో ఆకాశంలో సహజంగా పరుచుకునే రంగుల విన్యాసం ఎవరి చేతికళ ఫలితమో కాదు, అవి ప్రకృతి సిద్ధంగా రూపుదిద్దుకున్న అద్భుత దృశ్యాలు. అందుకే వాటిని చూసినప్పుడు మనిషి మనసు ఎంతో ప్రశాంతంగా, ఆనందంగా మారుతుంది. దీనికి భిన్నంగా, మనుషులు ల్యాబొరేటరీలలో తయారుచేసిన కృత్రిమ అలంకరణలు, అతిగా డిజైన్ చేసిన వస్తువులు కొన్నిసార్లు కంటికి తాత్కాలికంగా ఇంపుగా అనిపించినా, మానవ మనసుకు శాశ్వతమైన ఆనందాన్ని లేదా ఆత్మతృప్తిని మాత్రం ఎప్పటికీ ఇవ్వలేవు. మనుషుల నిత్య జీవిత విషయానికి వస్తే, సమాజంలో సరళంగా, నిరాడంబరంగా జీవించే వ్యక్తులు ఎప్పుడూ ఎక్కువ మంది ఆదరణను, గౌరవాన్ని పొందుతారు. వారి నిత్య మాటల్లో, నడవడికలో, వారు ధరించే సాదాసీదా దుస్తుల్లో ఎలాంటి డాంబికం లేదా కృత్రిమ అహంకారం కనిపించవు. వారు ఎప్పుడూ తమ గురించి తాము గొప్పలు చెప్పుకోరు, అలాగని ఇతరులను ఏనాడూ తక్కువ చేసి మాట్లాడరు. కానీ వారి ఉనికి, వారి ప్రవర్తనే సమాజంలో ఒక ప్రత్యేకమైన సానుకూల శక్తిని వెదజల్లుతుంది. జగద్గురువులు, మహాత్మా గాంధీ లాంటి మహనీయుల జీవితాన్ని నిశితంగా పరిశీలిస్తే, వారు ఎంతో సాధారణమైన ఖద్దరు దుస్తులు ధరించి, అత్యంత నిరాడంబర జీవితం గడిపినా, యావత్ ప్రపంచం మొత్తం వారిని అమితంగా గౌరవించింది. వారి జీవితంలోని ఆ సరళతే వారి అంతర్గత గొప్పతనానికి అత్యున్నత నిదర్శనంగా నిలిచింది. అదే విధంగా, మన దేశంలోని గ్రామాల్లో నివసించే సాధారణ రైతులు, శ్రమజీవులు, గృహిణులు తమ నిజాయితీతో కూడిన సాధారణ జీవన విధానంతో నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిని ఇస్తున్నారు. నేటి ఆధునిక పారిశ్రామిక, డిజిటల్ సమాజంలో మనం తెలియకుండానే ఎంతో సంక్లిష్టతను, కృత్రిమ ఆడంబరాన్ని ఎక్కువగా ఆరాధిస్తున్నాం. ఖరీదైన బ్రాండెడ్ దుస్తులు, విలాసవంతమైన పెద్ద పెద్ద భవనాలు, ఆర్భాటంగా జరుపుకునే వేడుకలు – వీటిని మనం నిజమైన అభివృద్ధికి, సామాజిక హోదాకు ప్రధాన గుర్తులుగా తప్పుగా భావిస్తూ భ్రమపడుతున్నాం. ముఖ్యంగా ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో అయితే, ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత జీవితాన్ని ఇతరుల కంటే ఎంతో అందంగా, ఆకర్షణీయంగా మరియు లగ్జరీగా చూపించుకోవాలని నిరంతరం తీవ్రమైన తపన పడుతున్నారు. కానీ ఈ అంతం లేని గుడ్డి పరుగులో, నిజమైన అంతర్గత ఆనందం, సహజమైన మనశ్శాంతి మాత్రం ఆధునిక మనుషులకు పూర్తిగా దూరమవుతున్నాయి. ఎంత ఖరీదైన విలాస వస్తువులు కొనుక్కున్నా, అంతరంగంలో పెరిగిపోతున్న అశాంతి మాత్రం తగ్గడం లేదు. దీనికి ప్రధాన కారణం, మనం బాహ్య అలంకరణలలో మాత్రమే అందాన్ని వెతకడమే తప్ప, మన అంతరంగంలో దాగి ఉన్న సహజమైన సరళతను గుర్తించలేకపోవడమే. కళా రంగంలో మరియు సాహిత్య ప్రపంచంలో కూడా ఇదే విశ్వజనీన సూత్రం స్పష్టంగా వర్తిస్తుంది. గొప్ప కవిత్వం లేదా సాహిత్యం అనేది ఎప్పుడూ సంక్లిష్టమైన, అర్థం కాని కఠినమైన పదజాలంతో నిండి ఉండదు. అత్యంత సరళమైన భాషలో లోతైన తాత్విక భావాలను సామాన్య మానవుడికి కూడా సులభంగా అర్థమయ్యేలా చెప్పగలగడమే నిజమైన కవిత్వ లక్షణం. మన తెలుగు ప్రజాకవి వేమన శతకాలు మరియు సుమతీ శతకాలు చూడండి అవి ఎంతో సాధారణ పదాలతో, తేలికైన ఆటవెలది శైలిలో రాయబడినా, అవి తరతరాలుగా తెలుగు ప్రజల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేశాయి. అదే విధంగా, ప్రపంచ ప్రసిద్ధ చిత్రకారుల చిత్రాలు కూడా కొన్నిసార్లు అతి సాధారణమైన గీతలతో అత్యున్నత భావాన్ని వ్యక్తపరుస్తాయి. సంగీతంలో కూడా సరళమైన రాగాలు, తేలికైన జానపద బాణీలు ప్రజల నోళ్ళలో ఎప్పటికీ నిలిచిపోతాయి. క్లిష్టమైన స్వరకల్పనలు కేవలం శాస్త్ర రిత్యా నిపుణుల మెప్పు పొందినా, సామాన్యుల హృదయాలను అవి శాశ్వతంగా చేరలేకపోవచ్చు.

సరళత వెనుక దాగి ఉన్న పరమార్థం నిజానికి సరళత అంటే ఏదో ఒక లోపం లేదా ఆర్థిక పేదరికం కాదు, అది ఒక స్పష్టమైన, ఉన్నతమైన మానసిక ఎంపిక. మన జీవితంలో అవసరమైన అతి ముఖ్యమైన వాటిని మాత్రమే ఉంచుకుని, అనవసరమైన బాహ్య హంగులను, ఆడంబరాలను ధైర్యంగా తొలగించుకోవడంలో ఒక గొప్ప మానసిక పరిపక్వత దాగి ఉంది. ఒక వ్యక్తి తన నిజాయితీని, తన సహజ స్వభావాన్ని ఏ మాత్రం దాచకుండా, ఎలాంటి కృత్రిమ ముసుగులు లేకుండా ఇతరుల ముందు ప్రదర్శించగలిగినప్పుడు, అదే అతని అసలైన అందం అవుతుంది. ఆడంబరం అనేది ఎప్పుడూ తాత్కాలికమైన బాహ్య ఆకర్షణను మాత్రమే కలిగిస్తుంది, కానీ అంతర్గత సరళత జీవితాంతం నిలిచే శాశ్వతమైన గౌరవాన్ని మరియు ఆత్మీయతను సంపాదిస్తుంది. అందుకే మనం ఎవరినైనా గుర్తుంచుకున్నప్పుడు, వారి వద్ద ఉన్న ఖరీదైన వస్తువులను కాదు, వారి మంచి మనసును, సాదాసీదా ప్రవర్తనను మాత్రమే ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాము. కాబట్టి, సరళతే నిజమైన గొప్ప అందమా అని ఎవరైనా ప్రశ్నిస్తే, నిస్సందేహంగా అవుననే సమాధానం ఖచ్చితంగా చెప్పవచ్చు. తాత్కాలిక ఆడంబరం, కృత్రిమ అలంకరణ కంటికి ఇంపుగా అనిపించవచ్చు, కానీ సహజమైన సరళత మాత్రమే నేరుగా మనుషుల హృదయాన్ని తాకుతుంది. ఇది కేవలం మన బాహ్య రూపానికే పరిమితం కాదు, మన ఆలోచనలకు, మాటలకు, నిత్య జీవన విధానానికి కూడా ఖచ్చితంగా వర్తిస్తుంది. నేటి తరం మరియు యువత ఈ అమూల్యమైన సత్యాన్ని సకాలంలో గుర్తించి, తమ వ్యక్తిగత జీవితాల్లో నిరాడంబరత్వాన్ని, నిజాయితీని నిరంతరం పెంపొందించుకుంటే, ఈ ఆధునిక సమాజంలో నిజమైన అందం, శాంతి సమాంతరంగా వెల్లివిరుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. చివరగా చెప్పాలంటే, నిజమైన శాశ్వత సౌందర్యం అనేది ఖరీదైన బాహ్య వస్తువుల్లో లేదు, అది కేవలం స్వచ్ఛమైన, సరళమైన మరియు నిష్కల్మషమైన హృదయంలో మాత్రమే శాశ్వతంగా దాగి ఉంటుంది.



డా .సూర్యదేవర
రామకృష్ణ ,
9490754169

# రాజధాని చుట్టూ మరోసారి రగడ..

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంశం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది. రాజధాని అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, ప్రతిపక్షం నుంచి వస్తున్న రాజకీయ వ్యాఖ్యలు కొత్త చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా రాజధాని భవిష్యత్తుపై వస్తున్న ప్రకటనలు పెట్టుబడిదారులు, వ్యాపార వర్గాలు, ప్రజల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ) అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో నిలిచిపోయిన అనేక అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు, దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు ప్రభుత్వం కొనసాగిస్తోంది. మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాలు, విద్యా సంస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అయితే ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన "మావిగన్" వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు కారణమయ్యాయి. ఈ ప్రకటనతో రాజధాని అంశం మరోసారి ప్రధాన రాజకీయ అజెండాగా మారింది. ఈ పరిణామాలు అమరావతి అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ప్రస్తుతం అమరావతిలో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, వ్యాపార సంస్థలు పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. కానీ రాజధానిపై తరచూ రాజకీయ వివాదాలు కొనసాగితే కొంతమంది పెట్టుబడిదారులు నిర్ణయాలు వాయిదా వేసే పరిస్థితి ఏర్పడవచ్చని పరిశీలకులు చెబుతున్నారు. పెట్టుబడులకు స్థిరమైన వాతావరణం చాలా అవసరమని వారు సూచిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంపై కూడా ఈ తరహా రాజకీయ చర్చల ప్రభావం ఉండొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రాజధాని అంశంపై వచ్చిన వివిధ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం మందగించిన పరిస్థితులు కనిపించాయి. ప్రస్తుతం తిరిగి నిర్మాణ కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్న సమయంలో మరోసారి అనిశ్చితి ఏర్పడితే అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రభావం పడే అవకాశాన్ని కొందరు ప్రస్తావిస్తున్నారు. అమరావతి పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు కూడా క్రమంగా విస్తరిస్తున్నాయి. కొత్త సంస్థలు, సేవా రంగ సంస్థలు, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతున్నాయి. ఇలాంటి సమయంలో రాజకీయ ప్రకటనలు వ్యాపార నిర్ణయాలపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం విశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరిచే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయనే సందేశాన్ని స్పష్టంగా చేరవేయడం, రాజధాని నిర్మాణంపై దీర్ఘకాలిక ప్రణాళికలను ప్రజలకు వివరించడం కూడా కీలకమని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే అమరావతి అంశం కేవలం రాజకీయ చర్చకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో ముడిపడి ఉంది. అందువల్ల రాజకీయ విభేదాల కంటే అభివృద్ధి, స్థిరత్వం, ప్రజల విశ్వాసానికి ప్రాధాన్యం ఇచ్చే నిర్ణయాలే రాష్ట్ర భవిష్యత్తుకు మరింత ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి వర్సెస్ మావిగన్ చర్చ తెరపైకి వచ్చింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 6-7-2026


# కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

కోదాడ పట్టణంలో ప్రజల భద్రతలో పోలీసు కృషి.

భద్రతా చర్యల్లో భాగంగా ఆధునిక విధానాన్ని అనుసరిస్తూ పట్టణాన్ని సెక్టార్లుగా విభజించి రక్షణ కల్పిస్తున్నాం.

ట్రాఫిక్ నియంత్రణకు ఆపరేషన్ రోప్ కార్యక్రమం చేపట్టాం.

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.





**కోదాడ జులై 05 క్రైమ్ మిర్రర్:** జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ వార్షక తనిఖీ చేయడం జరిగినది. ముందుగా పట్టణ పోలీస్ సిబ్బంది ఎస్పీ గౌరవంతో స్వాగతం తెలిపారు, పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన పోలీసు కావాతును పరిశీలించి, పోలీస్ సిబ్బంది సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనంలో ఉన్న వాహనాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నమోదు, ఫిర్యాదులపై పోలీసు స్పందన ను పరిశీలించారు. స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రకాల అధికారులను పరిశీలించారు, స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల తీరు, కేసుల దర్యాప్తు ను పరిశీలించారు. కేసుల్లో దర్యాప్తు ఫిర్యాదుల, ఫిర్యాదుల దర్యాప్తును పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై సమాచారం అందుకున్న వెంటనే బాధితుల ఇండ్లకు వెళ్లి కేసులు నమోదు చేసే డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. రౌడీలు, షీటర్స్ పై నిగా ఉంచి వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణంలో ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ రాత్రింబవళ్లు కృషి చేస్తుంది, సమాజ భద్రత, నేరాలు నివారించడంలో పట్టణ పౌరులు వ్యాపారులు ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎక్కువ మొత్తంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ప్రజలకు ప్రజల ఆస్తులకు మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా ఆధునిక పద్ధతులను అవలంబించి పట్టణాన్ని పోలీసు సెక్టార్లుగా విభజించి నిరంతరం పోలీసు గస్తీ, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణంలో సామాన్య పౌరులకు సామాన్య వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ కోసం ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. రౌడీషీటర్స్ పై ప్రత్యేకంగా ఉంచామని అన్నారు. కోదాడ పట్టణం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆనుకొని ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మన సమాజాన్ని మన పిల్లలను డ్రగ్స్ అనే భూతం పట్టి పీడిస్తుందని గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టణంలోకి రాకుండా సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని కోరారు. మహిళలు పిల్లల భద్రతలో ప్రాధాన్యమిస్తూ పనిచేస్తున్నామని మహిళలను ఎవరైనా వేదించిన ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, ఎస్ఐ లు అంజి రెడ్డి, సుదీర్, ఉపేందర్ రెడ్డి, మల్సూర్, ఆర్ఎస్ఐ అశోక్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ ఆబేద్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు

# ఇందిరమ్మ ఇల్లు పేదలకు వరం


## పిఎసిఎస్ చైర్మన్ బి భీంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఇందిరమ్మ ఇల్లు పేదలకు ఒక వరమని కుల్కచర్ల పిఎసిఎస్ నూతన చైర్మన్ బొలుసని భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ఆదివారం మారు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలకు సొంత ఇల్లు ఉండాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అమ్మాయిలను మంజూరు చేయించారని అన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇల్లు ఆర్థిక ఇబ్బందుల వద్ద పూర్తి చేయని వారిని గుర్తించి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్ చేత పనులు ప్రారంభించి ఇల్లను పూర్తి చేసి పేదలకు అందించే విధంగా పూజ చేస్తున్నారని వారు తెలిపారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మా ఇళ్ళను నిర్మించని వారు అంటే అంటే మా దృష్టికి తీసుకురావాలని అధ్యక్షులు తెలిపారు. ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్ల నర్సింలు,మాజీ



ఎంపీపీ ఆంజనేయ గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, వార్ల రామచంద్రయ్య, రాజు, భూపాల్, వడ్డీ రాములు, గొల్ల చిన్నయ్య, కర్రి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు,

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595



## పిఏసిఎస్ నూతన చైర్మన్ భీంరెడ్డిని సన్మానించిన ఆర్బిఓయల్ సీఈవో బుయ్యని శ్రీనివాసరెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కుల్కచర్ల పిఎసిఎస్ నూతన చైర్మన్ గా ఎన్నికైన బొలుసని భీంరెడ్డిని ప్రముఖ పారిశ్రామికవేత్త సామాజిక సేవకుడు ఆర్బీఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాసరెడ్డి ఆదివారం నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన చైర్మన్ గా ఎన్నికైన మీ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘం రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. రైతుల సంక్షేమ కోసం అంకితభావంతో చేసి సహకార సంఘాన్ని ఆదర్శవంతంగా తీసి సిద్దాలని వారు పేర్కొన్నారు. పెద్దలు భీంరెడ్డికి దేవుడు మంచి ఆరోగ్యం ఆయుస్సు ఇచ్చి రైతులకు ఇంకా సేవ చేసే భాగ్యం ఇవ్వాలని వారి పదవి కాలం విజయవంతంగా కొనసాగాలని శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ బైరం.శివయ్య, వార్ల రామచంద్రయ్య, ఈశ్వరయ్య, మీడియా మిత్రులు మందుల శంకర్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

## ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి హక్కు

### బి ఎల్ ఏ పొన్నాల నాగరాజు

**కూకట్ పల్లి, జూలై 05 (క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బి ఎల్ ఏ, సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ఆస్బెస్టాస్ కాలనీ లో బూతులు 638 ఒ 639 లలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ మహబూబ్ పాఠశాల సమీపంలో బి ఎల్ ఏ పొన్నాల నాగరాజు, బి ఎల్ ఓ లు అంజలి, కనకదుర్గ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం పొన్నాల నాగరాజు మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని కుల్కచర్ల మండలం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ సూచించారు. ఎమ్మార్పీఎస్ స్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా జులై 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించాలని వారు తెలిపారు. కుల్కచర్ల మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని వారు సూచించారు.

# అర్ధరాత్రి తప్పిపోయిన బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన గజ్వేల్, జగదేవ్‌పూర్ పోలీసులు

**సిద్దిపేట:** గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రాజ్ఞాపూర్ బస్ స్టాండ్ వద్ద ఒక బాలిక ఒంటరిగా తిరగడం గమనించారు. వెంటనే అప్రమత్తమైన ఇన్‌స్పెక్టర్, బాలిక వద్దకు వెళ్లి వివరాలు విచారించారు. తనకు ఆ పాఠశాలలో చదువుకోవడం ఇష్టం లేక, పాఠశాల నుండి ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చేసినట్లు ఆ బాలిక తెలిపింది. రాత్రి సమయం కావడం, బాలిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇన్‌స్పెక్టర్ రవికుమార్ వెంటనే బాలిక గ్రామం పరిధి అయిన జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, బాలిక వివరాలను సేకరించి, వారి తల్లిదండ్రులను సంప్రదించి బాలికను సురక్షితంగా వారికి అప్పగించారు.

# నూతన ఎంపీడీవో, ఎమ్మార్వో లను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**పోరుమామిళ్ల (బి. కోడూరు ):** బి. కోడూరు మండలం నూతన ఎంపీడీవో గా వచ్చినరామకృష్ణ శర్మ ని కలిసి శాలువాతో సత్కరించి మండలంలో నీ గ్రామాలలో వీధిలైట్లు, త్రాగునీరు, రోడ్లు వంటి సమస్యల పైన మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరడమైనది. అదేవిధంగా బి. కోడూరు మండల ఎమ్మార్వో రవణమ్మ ని కలసి ఎస్ఐఆర్ గురించి మాట్లాడుతూ బి ఎల్ వో లకు సహాయ సహకారాలు అందించడానికి బిజెపి బి ఎల్ ఎ-2 లు ఎప్పటికీ ముందు ఉంటాము అని తెలియజేయడం జరిగినది. బద్వేల్ బిజెపి బి ఎల్ ఎ-1 బిజివేముల భాస్కర్ రెడ్డి గారు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బిఎల్ఎ-2 లు ప్రతి ఒక్కరూ బూతులలో బిఎల్ఓ లకు వారి వెంట ఉంటూ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని చెప్పి కోరడమైనది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 సోమవారం 6-7-2026

# ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి




### బోదులబండలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్న

### అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనం

### భక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవా యిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.

**రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.



# కంటైనర్ ఢీకొని మహిళ మృతి..

## భర్తకు తీవ్ర గాయాలు

### మృతదేహంతో బంధువుల రాస్తారోకో.. రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 5: మిర్యాలగూడ మండలం నందిపాడు చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందగా, ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వాటర్ ట్యాంక్ తండ గ్రామపంచాయతీకి చెందిన ధనావత్ సక్రు, ఆయన భార్య కమ్లి ఆకుకూరలు విక్రయించేందుకు మోటార్‌సైకిల్‌పై మిర్యాలగూడకు వెళు_న్నారు. ఈ క్రమంలో నార్కెట్‌పల్లి--అద్దంకి రాష్ట్ర రహదారి బైపాస్‌లోని నందిపాడు చౌరస్తా వద్ద వెనుక నుంచి వచ్చిన కంటైనర్ వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కమ్లి అక్కడికక్కడే మృతిచెందగా, సక్రుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆయనను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతోంది.

**రాస్తారోకోతో ట్రాఫిక్ అంతరాయం**

ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం చేసిన తండా వాసులు కమ్లి మృతదేహంతో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ప్రమాద నివారణ చర్యలు చేపట్టడంతో పాటు బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆందోళన కారణంగా ఇరు వైపులా సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన కారులకు నచ్చజెప్పడంతో వారు నిరసన విరమించారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు కాంగ్రెస్ సహాయత కేంద్రం ప్రారంభం

### కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఆత్రం సుగుణక్క

**కాగజ్‌నగర్:** సిర్పూర్ నియోజకవర్గంలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సహాయత కేంద్రం కార్యాలయాన్ని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి పూర్తి సహాయం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అలాగే బీఎల్ఏలకు అవసరమైన మెటీరియల్‌తో పాటు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ..సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన ఓటరికి ఎస్ఐఆర్ ప్రక్రియ సులభంగా పూర్తయ్యేలా కాంగ్రెస్ పార్టీ తరఫున సహాయత కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు తమకు అవసరమైన పత్రాలతో సహాయత కేంద్రాన్ని సంప్రదించి సేవలను వినియోగించుకోవాలని కోరారు. పార్టీ బీఎల్ఏలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికీ సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలి ..





### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

### తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న మెడికల్ క్యాంపు అభినందనీయం

### ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.బారవి

### మెడికల్ క్యాంపుకు వస్తున్న వారికి ప్రతినెల అల్పాహారం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కాళ్ళ రామారావు ట్రస్ట్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వ వైద్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని, కార్పొరేట్ వైద్యశాల దోపిడీ కార్యకర్తలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదులాపురం తమ్మినేని సుబ్బయ్య భవనంలో నెల నెల తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులో ఈరోజు ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వచ్చిన నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు సేవా రంగం నుంచి తప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ముఖ్యంగా విద్యా వైద్య రంగాల పూర్తిగా వదిలేసి కార్పొరేట్ సవీ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నా యని ఆయన అన్నారు. సందర్భంలో పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తీసుకువచ్చేందుకు తమ్మినేని ట్రస్ట్ లాంటి సంస్థలు కృషి చేస్తున్నాయని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ఇలాంటి ట్రస్టు నడవడానికి సహాయం చేస్తున్న వారికి కూడా ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా అల్పాహారాన్ని ఏర్పాటు చేసిన కాళ్ల రామారావు ట్రస్ట్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సి భార్గవి మాట్లాడుతూ సుబ్బయ్య ట్రస్టు ద్వారా నెల నెల వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామీణ ప్రాంత ప్రజల ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాళ్ల రామారావు ట్రస్ట్ సభ్యులు కాళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, చాలా సుదూర ప్రాంతం నుంచి కూడా ప్రజలు దాదాపు 300 మంది పైగా వచ్చి వైద్య శిబినాల్లో చూయించుకుంటున్నారని ఆయన అన్నారు. ఇలాంటి ట్రస్ట్ కు సహాయం చేయటం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. దీన్ని ఇంకా మరింత అభివృద్ధి చేసి ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ రెడ్డి, షేక్ బషీరుద్దీన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు,ఖమ్మం రూరల్ మండలం కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణ, ప్రతాప్ రెడ్డి వెంకటేశ్వర్లు, మండల నాయకులు తోట నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో బద్వేల్‌లో తెలుగు తమ్ముళ్ల రచ్చ రచ్చ




బద్వేలు: బద్వేల్ లో రాష్ట్ర మంత్రి సబిత సమక్షంలో తెలుగు తమ్ముళ్లు రచ్చ రచ్చ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి విషయంపై శుక్రవారం రాత్రి బద్వేల్ లోని రాఘవేంద్ర కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు సమావేశానికి రాష్ట్ర మంత్రి సబితా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి పరిశీలకులు నాగేంద్ర హాజరయ్యారు సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు పార్టీనియోజకవర్గ ఇన్చార్జి విషయంపై సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు జై సూర్యనారాయణ రెడ్డి జై రితేష్ అంటూ పోటాపోటీగా నినాదాలు చేస్తూ అరుపులతో రాఘవేంద్ర గ్రాండ్ దద్దరిల్లింది దీంతో అసహనానికి గురైన మంత్రి కార్యకర్తలపై ఘాటుగా స్పందించారు క్రమశిక్షణ తప్పితే అధిష్టానం చర్యలు తప్పవని హెచ్చరించారు పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలి తప్ప ఇలా అంతర్గత గొడవలతో రచ్చ చేయడం సరికాదని మంత్రి మందలించారు మీ అరుపులకు కేకలకు భయపడే బిడ్డను కాదన్నారు నేను కూడా రాయలసీమ బిడ్డ అని గట్టిగా సమాధానం ఇచ్చారు సమావేశం కేవలం రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కోసమేనని ఏ నిర్ణయం అయినా కార్యకర్తల ఇష్టం మెరికే ఉంటుందన్నారు కార్యకర్తలు అభిప్రాయాలు మండలాల వారిగా అర్జీల రూపంలో ఇవ్వాలని మంత్రి కోరారు ఆ మేరకు మండలాల ఇన్చార్జిలతో విడివిడిగా సమావేశమై వినతి పత్రాలు స్వీకరించారు అనంతరం మంత్రి పత్రికా విలేకరుల సమావేశంలో కొన్ని విషయాల గురించి మాట్లాడారు కాగా సమావేశం ముగిసిన తరువాత కూడా తెలుగు తమ్ముళ్ల మధ్య మంటలు చల్లారలేదు ఆల్ కళ్యాణమండపం బయట కూడా రోడ్డుపై ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి ఉద్రిక్తతకు దారితీసింది అక్కడే ఉన్న పోలీసులు రెండు వర్గాలకు సర్ది చెప్పడంతో గొడవ కాస్త సద్దుమణిగింది

# తల్లిదండ్రులు వద్దు.. ఆస్తి ముద్దు..!

### కల్లపరి గ్రామంలో వృద్ధ దంపతుల ఆవేదన

### ఆస్తిపై కన్నేసి తోబుట్టువులను బయటికి పంపించాలనుకుంటున్న పెద్ద కుమారుడు..

### న్యాయం చేయాలని అధికారులకు వేడుకోలు

**కోడుమూరు, జూలై 4:** కోడుమూరు మండలం కల్లపరి గ్రామంలో ఆస్తి వివాదం ఓ కుటుంబంలో తీవ్ర కలహాలకు దారితీసింది. జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని పెద్ద కుమారుడు తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని, తమతో పాటు మిగతా ఇద్దరు కుమారులను ఇంటి నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని వృద్ధ దంపతులు ఆరోపిస్తూ అధికారులను ఆశ్రయించారు. బాధితులు పడిగ పేతురయ్య (74), దీవెనమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వ్యవసాయ కూలి పనులు చేస్తూ పిల్లలందరికీ వివాహాలు జరిపించిన అనంతరం, 1995 జూలై 24న కల్లపరి గ్రామానికి చెందిన జాన్ మార్క్ వద్ద నుంచి సర్వే నంబర్ 629లో 2.5 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆ సమయంలో ఆర్థిక స్థోమత లేకపోవడంతో పూర్తి రిజిస్ట్రేషన్ చేయించకుండా అగ్రిమెంట్ రూపంలో వీలునామా తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ స్థలంలో తమ ముగ్గురు కుమారులకు ఒక్కొక్కరికి ఒక్కో ఇల్లు నిర్మించి ఇచ్చామని, ప్రస్తుతం వారు ఇంటి పన్ను, నీటి పన్నులు కూడా చెల్లిస్తూ నివాసం ఉంటున్నారని తెలిపారు. కుటుంబ బాధ్యతలను పెద్ద కుమారుడు పడిగ ఇమ్మానియేల్‌కు అప్పగించగా, తమ పేరిట ఉన్న వీలునామా పత్రాన్ని దొంగిలించి 2015 జూలై 3న జాన్ మార్క్ ద్వారా తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. విషయం గురించి ప్రశ్నించగా, “ఈ స్థలం పూర్తిగా నాదే.. అందరూ ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలి” అంటూ బెదిరిస్తూ, నిత్యం వేధింపులకు గురిచేస్తున్నాడని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై శనివారం కోడుమూరు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. నమ్మకద్రోహానికి పాల్పడిన తమ పెద్ద కుమారుడు పడిగా ఇమ్మానియేల్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు మరియు ఇద్దరు కుమారులకు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు కోరారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.